సూర్య
చిత్తూరు | తిరుపతి
గురువారం | 07 మార్చి 2024 | పేజీలు 11



## డ్రైనేజీ కాలువలపై
# రియల్ ఎస్టేట్ వ్యాపారం



**20 అడుగుల నుండి 6 కి కుదింపు ఆపై కాలువలు కబ్జా..!**

**మిగిలిన 14 అడుగుల కాలువలను పక్కన ఉన్న ఇంటి యజమానులకు అమ్మేసిన వైనం**

**రూ. లక్షల్లో చేతులు మారినా పట్టించుకోని పంచాయతీ, ఇంజనీరింగ్ అధికారులు**

**ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల విజ్ఞప్తి**

2లో..

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్**
మంగళం సప్తగిరి కాలనీలో కబ్జారాయుళ్ళ స్వైర విహారం చేస్తున్నారు. కాలనీ ఇళ్ల మధ్య ప్రవహిస్తున్న వరద కాలువలును సైతం అమ్మేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. సప్తగిరి నగర్ కాలనీలో గతంలో 20 అడుగులతో ఉన్న డ్రైనేజీ కాలువలను పూడ్చివేసి ఆరు అడుగులుగా మార్చారు. ఆ ఆరడుగుల్లోనే డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేశారు. మిగతా 14 అడుగుల డ్రైనేజీ కాలువను డ్రైనేజీ కాలువకు అటు ఇటు ఉన్న ఇంటి యజమానులకు అంకణాలు చొప్పున అమ్మేసి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకున్నారు.పట్టపగలే కాలనీ ప్రజల కళ్ళ ముందర ఇంత కబ్జా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పంచాయతీ అధికారులు ఇటు ఇంజనీరింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారు. స్థానిక బాధిత ప్రజల సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... సప్తగిరి కాలనీ లోని డ్రైనేజీ కాలువలుకు సంబంధించిన భూమి 20 అడుగులు ఉండేది. ప్రస్తుతం ఆ డ్రైనేజీ కాలువలకు సంబంధించిన భూమి ఆరడుగులు మాత్రమే ఉంది.

# ఎన్నికల నిబంధనలను పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, తొలగింపులకు అందిన క్లైమ్ లను ఒక వారం లోపు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జేసి పి. శ్రీనివాసులు, డిఆర్ఓ బి. పుల్లయ్య, ఆర్డీఓ చిన్నయ్య లతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు, సెక్టోరియల్ అధికారులకు శిక్షణ ఇవ్వడం పూర్తి అయ్యిందన్నారు.

2లో..

# నీకు దండం పెడతాను స్వామీ... పేదల ఇండ్ల జోలికి వెళ్లకండి

**పెద్దోళ్లపై చర్యలు తీసుకోండి.... వారి అక్రమ ఇంటి నిర్మాణాలను కూల తోయండి**

**పంచాయితీ విద్యుత్ అధికారులు సంబంధిత సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి**

**ఎమ్మెల్యే అనుచరులని చెప్పుకుంటున్న వారిని జైల్లో పెట్టండి**

**- హథి రాంజీ మఠం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కె రమేష్ నాయుడుకు సర్పంచ్ బిసి నేత బడి సుధా యాదవ్ విజ్ఞప్తి**

**పార్టీలకు అతీతంగా మీరు ఆధారాలు ఇస్తే వారి భరతం పడతా ఏవో రమేష్ నాయుడు**

**ఈస్ట్ సిఐ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు**



అధికారుల వద్ద మాట్లాడుతున్న బడి సుదాయాదవ్

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్**
తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట హథి రాంజీ మఠానికి చెందిన భూముల వ్యవహారం రోజుకొక మలుపు తిరుగుతోంది. మహంతు అర్జునదాస్ చేసిన తప్పిదాల మఠానికి చెందిన భూములన్ని అన్యాక్రాంతమయ్యాయని తెలుస్తుంది. మహంతు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి మఠానికి చెందిన భూములను అమ్మి సొమ్ము చేసుకోవడం జరిగింది. ఇదే అదునుగా భావించి ల్యాండ్ మాఫియా కబ్జారాయుళ్లు యదేచ్ఛగా మఠానికి చెందిన భూములను కబ్జా చేస్తూ వచ్చారు. అంతటితో ఆగకుండా ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపార రీతిలో వారికి తోచినట్లు పేద ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుని విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. మరోపక్క మేము ఎమ్మెల్యే అనుచరులను వారి బంధువులమని చెప్పుకుంటూ మఠాని చెందిన భూములను అమ్మివేశారు. వంద రూపాయల స్టాంప్ లో రాసుకున్న పత్రం ప్రకారం తక్కువ ధరకే మఠం భూమి వచ్చిందని సంతోషపడి ఆ స్థలాల్లో ఏకంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారు.

2లో..

# జయహో బిసి మహా గర్జన

**బీసీలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ**

**తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడు వెల్లడి**



**గుడిపాల, మేజర్‌న్యూస్:**తెదేపా జనసేన కూటమి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో వసంతపురం గ్రామపంచాయతీ నందు భారీ బహిరంగ సభ నిర్వహించారు .ఈ సభకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి బీసీ నాయకులు తెదేపా జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపాబి జనసేన ,ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడు, చిత్తూరు జిల్లా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్య నాయుడు, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి, మాజీ జెడ్పిటిసి సుమతి,

మిగతా 2లో

# అయోధ్యకు నూతన ట్రైన్ ప్రారంభం

వివరాలు 4 లో



జెండా ఊపి రైలును ప్రారంభిస్తున్న దృశ్యం

**పోలింగ్ కేంద్రాల్లో**
# నిర్దేశించిన సౌకర్యాలన్ని ఉండాలి

**ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**

2లో..



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

**చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**
# మానవతా దృక్పథంతో స్పందించాలి : పులివర్తి సుధా రెడ్డి

వివరాలు 4 లో



మాట్లాడుతున్న పులివర్తి సుధా రెడ్డి

## ఎన్నికల నిబంధనలను పాటించాలి

ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ అనంతరం ఈవిఎం లను భారీ భద్రత నడుమ ఉంచి కౌంటింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రారంభించిన నాటి నుంచి ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలని, ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ సరళిని పరిశీలించుటకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో మరియు మీడియాలో వచ్చే ప్రకటనలు, సభలు, సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతి పొందాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిశీలకులు రావడం జరుగుతుందని, వారికి సంబంధించిన తగిన ఏర్పాట్లు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో కంట్రోల్ రూమ్ చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ సెంటర్ లకు దగ్గర గా ఉన్న నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను ఆయా నియోజకవర్గ కేంద్రంలోని రిసీవింగ్ సెంటర్ లకు చేర్చి అక్కడి నుంచి తగిన భద్రతతో కౌంటింగ్ సెంటర్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 6 మంది సిబ్బంది అవసరం అని ఈ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సక్రమ నిర్వహణకు సంబంధించి పలు అధికార బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి ప్రతినిధి భాస్కర్, అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధి లోకేష్, బిజెపి ప్రతినిధులు అట్లూరి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి సురేంద్ర కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ ప్రతినిధి ఉదయకుమార్, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జయహో బిసి మహా గర్జన



మాజీ ఎంపీపీ దీప శ్రీ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గం నుండి అన్ని ప్రాంతాల నుండి తరలిరావడం సంతోషంగా ఉందని తెలిపారు .రాజకీయంగా వెనుకబడిన వర్గాలు ఎదగడానికి తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు .బీసీలు చేతివృత్తుల వారు అధికంగా ఉన్నందున ఆయా వర్గాల వారికి అభ్యున్నత చేపట్టి చర్ల గురి ంచి క్లుప్తంగా వివరించారు .బీసీలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ బీసీ కులవృత్తులను నమ్ముకొని జీవించేవారని వారి జీవన వృత్తి కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు .టిడిపి -జనసేన బలమైన వర్గాలుగా బీసీలకు అండగా నిలబడుతుందని అందుకే మీ అమూల్యమైన ఓటుతో చంద్రబాబును గెలిపిస్తే బీసీలు మరింత మెరుగుపడతారని ఆయన ప్రజ లకు సూచించారు. బడుగు బలహీనమైన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని ఆయన వివరించారు. సామాజికంగా బడుగు బలహీన వర్గాలకు ఎదిగినప్పుడే అసలైన స్వతంత్రమని చంద్రబాబు గుర్తించి బీసీలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడని తెలిపారు. అన్నా క్యాంటీన్లో పెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆకలి తీరుస్తుంటే వైసిపి ప్రభుత్వం రావడంతో వాటిని రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్ర హ్మణ్యం నాయుడు మాట్లాడుతూ బీసీలు గెలవాలంటే టీడీపీ జనసేన కూటమి గెలిపించాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు గుర్తింపు వచ్చింది ఒక గొప్ప దృఢ సంకల్పంతో ఎన్టీఆర్ బీసీలకు సామాజిక న్యాయం అన్నారు .టిడిపి రాకముందు సంక్షేమ కార్యక్ర మాలు ఉండేవి కావు అని ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ చంద్రబాబు- పవన్ కళ్యాణ్ కూటమి ద్వారా బీసీ వర్గాలకు సామాన్య న్యా యం చేకూరుస్తారని నమ్మకంతో మళ్ళీ చంద్రబా బును గెలిపించాలని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు .బీసీలు బలహీనమైన వర్గాలు కాదు బలమైన వర్గాలని మీ ఓటు ద్వారా నిరూపించాలని పిసి నాయకులకు సూచించారు. ఉప కులాలకు సాధికార సంస్థలు ఏర్పాటు చేసి దానికి బీసీ కన్వీనర్ల నియమించడం ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ దీప శ్రీ స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుదేనని ఆయన గుర్తు చేశారు బీసీ కార్పొరేషన్లకు 3000 కోట్ల నిధులు కేటాయించి నాలుగో పాయింట్ 20 లక్షల మంది బీసీ సోదరులను పేదరికం నుంచి బయటికి తీసుకు వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అని తెలిపారు బీసీలకు 50 సంవత్సరాల పెన్షన్ను 4వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు తీసి సప్లైన్ల ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేశామన్నారు తక్కువ జనాభా ఉన్న ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామని తెలిపారు ఆర్థిక అభివృద్ధి ఉపాధి ప్రోత్సకాహాలను పునరుద్ధరిస్తా మనీ ఆమె తెలిపారు. మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకే వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు మండల ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ చౌదరి, మాజీ జెడ్పిటిసి బాలాజీ నాయుడు, సుమతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీటర్, టిడిపి నాయకులు, నాగరాజ్, మురళి ,కోదండ యాదవ్, వెంకటేష్ యాదవ్, తుంబల సాంబ శివ నాయుడు, ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ దీప శ్రీ ,రవి యాదవ్, ఉదయ, అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సౌకర్యాలన్ని ఉండాలి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్** నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన అన్ని సౌకర్యాలు ఉండాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రా ల్లో సౌకర్యాలపై బుధవారం సా యంత్రం వీడియో సమావేశం ద్వారా వార్డు అమినిటీ కార్యద ర్శులతో సమీక్ష నిర్వహించారు. ప్ర తి పోలింగ్ కేంద్రంలోనూ ర్యాంప్, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, నీటి సరఫరా తప్పనిసరిగా ఉండాల న్నారు. సూపర్వైజర్ అధికారులు ప్రత్యక్ష పరిశీలన చేసి ఏఎఫ్ ఎం సౌకర్యాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వేగంగా ఎంఎస్ఎంఈ సర్వే నగరపాలక సంస్థ పరిధిలో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్ఎంఈ సర్వే వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వేపై వార్డ్ అమినిటీ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వార్డు పరిధిలోని మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్‌తో పాటు వ్యాపార వాణిజ్య సంస్థలను సర్వే చేయాలన్నారు. వార్డు అమినిటీ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు సమన్వయంతో సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. సర్వే వేగంగా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు, ప్రజారోగ్య విభాగం అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువల పై రియల్ ఎస్టేట్ వ్యాపారం



మిగతా 14 అడుగుల భూమి కబ్జాకు గురైంది. డ్రైనేజీ కాలువ లు నిర్మాణం లో సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఓ ప్రజాప్రతినిధి కి భలే చౌక బేరం అయింది. 20 అడుగుల ఉన్న కాలువ ఆరడుగుల నిర్మాణం, మిగిలిన కాలువ భూమి పక్కనా ఆవాసాలు ఉన్న వారికి అంకణాలు లెక్కన అమ్మేసి రూ. లక్షల్లో సొమ్ము చేసుకున్నారు. ఈ కాలువ నిర్మాణంలో భాగంగా పక్కనున్న ఓ చర్చి విషయంలో కూడా ఘర్షణ జరిగింది. కాలువ నిర్మాణం పై, డి పి ఓ , డి ఎల్ పి ఓ, ఈ ఓ పి ఆర్ డి, పంచాయతీ సెక్రటరీకి చెబితే పట్టించు కోవ డంలేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం కూడా వరద కాలువపైకబ్జా చేసి నిర్మాణం ఆగడం లేదు, స్థానికంగా ఉన్న కబ్జారాయుడు మురుగేష్ అనే వ్యక్తి సప్తగిరి కాలనీ పరిధిలో ఉన్న ఇదే వరద కాలవపై నిర్మాణం చేపడితే గతంలో పంచాయతీ అధికారులు అడ్డుకొని ఆ నిర్మాణాన్ని తొలగించారు, కానీ మరలా అక్కడ నిర్మాణం చేపట్టి మూడు రూములు కట్టి బాడుగకు ఇవ్వడంతో కబ్జా ఏవిధంగా జరుగుతుందో అధికారులు ఏ విధంగా సహకరిస్తున్నారు దీన్ని బట్టి తెలుస్తుంది. ప్రస్తుతం కబ్జారాయుడు మురుగేష్ నిర్మించిన కాలువపై రూములు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నిర్మించారని, స్థానిక ప్రజాప్రతినిధులదే అధికారం కాబట్టి వారు ఇష్టానుసారంగా తప్పుడు పత్రాలు సృష్టించుకుని నిర్మాణం చేపట్టారని స్థానికులు ఓ వర్గం వారు వాపోతున్నారు. ఈ కాలువలు నిర్మాణంపై గతంలో డిపిఓ, డి ఎల్ పి ఓ, ఈ ఓపిఆర్డి, పంచాయతీ అధికారులకి తెలియజేసినప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యటించి పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లు తెలుస్తుంది. వరద కాలువ నిర్మాణం పై ప్రజా ప్రతినిధిని అడగ్గా రాసుకోండి ఇంకా పబ్లిసిటీ అవుతాను అని చెప్పడం, ఆక్రమణంగా కాలువపై నిర్మాణం చేపడుతున్న మురుగేషను అడగ్గా ఏం రాస్తారో రాసుకోండి మీపైన కంప్లైంట్ ఇస్తానని బెదిరించడం జరిగింది. సప్తగిరి వరద కాలువ నిర్మాణం పై, అలాగే కాలవ పైన ఆక్రమణ ంగా కడుతున్న నిర్మాణాల పై మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులకు రాతపూర్వకంగా తెలియజేశామని ఇరిగేషన్ అధికారి రమణమూర్తి తెలిపారు... మురికి నీటి కాలువ నిర్మాణానికి సంబంధించిన ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారిని అడగ్గా కాలువ మొత్తం 700 మీటర్ల పైగా దాదాపు 50 లక్షల రూపాయలతో తుడా, మండల నిధులతో నిర్మించడం జరిగిందని, ఈ వరద కాలువ లో సగం భాగం మురికి నీటి కాలువను నిర్మించడం జరిగిందని, మిగతా పక్కనున్న వరద కాలువ స్థలంలో భవిష్యత్తులో అవసరమైతే కాలువను నిర్మించడం జరుగుతుందని తెలిపారు, అయితే వరద కాలువ పూర్తిగా ఆక్రమణకు గురైతే వరద కాలువ ఎలా కడతారో అర్థం కావట్లేదు. ఉన్నతాధికారులు మంగళం సప్తగిరి కాలనీలో వరద నీటి కాలువపై నిర్మించిన మురికి నీటి కాలువ పై, అదే కాలువ పై ఆక్రమణ నిర్మాణాలపై విచారణ చేపట్టాలని స్థానికులు పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మొదటి పేజీతరువాయి....

## నీకు దండం పెడతాను స్వామీ... పేదల ఇండ్ల జోలికి వెళ్లకండి

కొంతమంది పెద్దోళ్ళు రెండు మూడు అంతస్తుల భవనాలను కూడా నిర్మించారు. ఇదంతా మహంతు ఉన్నంతకాలం మూడు పువ్వులు ఆరుకాయలుగా అటు కబ్జారాయుళ్ల ఇటు పేదవారి ఆటలు సాగాయి. అయితే ప్రస్తు తం మహంతి పోయి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనికి వచ్చింది. దీంతో ఎక్కడ బడితే అక్కడ కబ్జారాయుళ్లు మఠాని చెందిన భూములను కబ్జా చేయకుండా ఉండేందుకు గుంటూరు నుంచి ఒక ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కే రమేష్ నాయుడుని సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వం నియమించిన రోజు నుంచి ఆ అధికారి మఠానికి చెందిన భూములపై ప్రత్యేక డ్రైవ్ పెట్టాడు. తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రంలో ఎంతో ఉల్లాసంగా సంతోషంగా పనిచేసుకొని వెళ్దాము అనుకున్నాడు. అయితే ఆయనకు కబ్జారాయుళ్లు చుక్కలు చూపిస్తున్నారు. ఒకపక్క తుమ్మలగుంట లోని మఠానికి చెందిన భూములనే కాకుండా ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న మఠానికి చెందిన భూములను కాపాడటం తో పాటు మఠానికి చెందిన భూములన్నిటిని కబ్జా కాకుండా నిరంతరం తన సిబ్బంది సైన్యముతో నిత్యం పర్యవేక్షిస్తున్నారు. మిగతా కబ్జా స్థలాలు పక్కన పెడితే అధికారికి తుమ్మలగుంట ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మఠం భూములు మాత్రం ఆయనకు కొరకని కొయ్యలా తయారయ్యాయి. కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకోవాలన్న అటు ప్రభుత్వ పెద్దలు వారికి వత్తాసు పలికే అవకాశం ఉంది. మరోపక్క పెద్దోళ్లను పట్టుకోవాలని వారికి తగినంత ఆధారాలు లేవు. ఏం చేయాలో తోచక మఠానికి చెందిన భూము లను ఎవరైనా కబ్జా చేస్తే వారిపై చర్యలు తీసుకునేందుకు నిర్ణయిం చు కున్నాడు. దీంట్లో భాగంగా మొదటగా గత నెలలో తుమ్మలగుంటలో ఆక్రమి ంచుకుని అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్న 5 ఇండ్లను జెసిబి సాయంతో కూల్చివేశాడు. దీంట్లో భాగంగా బుధవారం మరో 40 అక్రమ ఇంటి నిర్మాణాలను ఎనిమిది జెసిబిల సాయంతో తొలగించాడు. దీంతో బాధితులు గాంధీ రోడ్ లోని హథీ రంజి మఠం కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. వీరికి మద్దతుగా తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల పంచాయతీ సర్పంచ్ బీసీ నేత బడి సుధా యాదవ్ పూర్తి మద్దతు పలికారు. బడి సుధా యాదవ్ మీడియాతో మాట్లాడుతూ పేదవాళ్ల ఇంటి నిర్మాణాలను కూ ల్చడం ఏమిటని ప్రశ్నించారు. పెద్దోళ్ల ఇండ్లను ఎందుకు పోల్చలేదని అడిగాడు. 165 ఎకరాల మఠానికి చెందిన భూమి పూర్తిగా కబ్జాకు గురైందని దీని వెనుక ఎమ్మెల్యే వారి అనుచరులు ఉన్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా విద్యుత్ పంచాయితీ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. అలాగే కబ్జారాయిలను జైల్లో పెట్టాలని తెలిపారు. దీనికి సమాధానంగా కె రమేష్ నాయుడు మాట్లాడుతూ పేదలు కష్టపడి కట్టుకున్న ఇంటి నిర్మా ణాలను కూల్చడం మాకు కూడా బాధగానే ఉందని అయితే మఠానికి చెం దిన భూముల్లో అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చ రించారు. ప్రతిపక్ష నేతలు తగిన ఆధారాలతో తమకు అందిస్తే కబ్జారా యుళ్లపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఇప్పటికే సంబంధిత విద్యుత్ రెవిన్యూ పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. కబ్జారాయుళ్ల మాట విని మఠం భూమిని కొనుక్కోవద్దని ఎప్పటికైనా ఆ భూములను స్వా ధీనం చేసుకుంటామని తెలియజేశారు. మఠం వద్ద ఎక్కడ ఇటువంటి అవా ంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి ఏఎస్ఐలు మహిళా కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత మనోహర్ దొడ్ల కరుణాకర్ రెడ్డి జనార్ధన్ యాదవ్ విజయ్ ఉత్తరాది భాస్కర్ యాదవ్ బాబు మునిరత్నం బాధితులు వారి కుటుంబ సభ్యులు బడి సుధా యాదవ్ సేన తదితరులు పెద్ద సంఖ్యలో పాలొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న నటి ఝాన్వి కపూర్

**తిరుమల, మేజర్‌న్యూస్**

తిరుమల శ్రీవారిని నటి ఝాన్వి కపూర్ బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ బాలీవుడ్ నటి ఝాన్వి కపూర్, సినీ నటి మహేశ్వరీ.,శిఖర్ పహరియాలతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వెలుపలకు వచ్చినా జాహ్నవీ కపూర్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు.

## 10 లీటర్ల సారా స్వాధీనం-మహిళ అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అక్రమంగా నాటు సారా తయారుచేసి విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు వెదురు కుప్పం ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని వేణుగోపాలపురంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు తమకు సమాచారం అందడంతో బుధవారం తమ సిబ్బందితో దాడులు జరపగా జ్యోతమ్మ (45) తన ఇంటి వద్ద నాటు సారా తయారుచేసి విక్రయిస్తుండడంతో మహిళ నుండి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రిమాండ్ నిమిత్తం పుత్తూరుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు మండలంలో నాటు సారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు అని ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

## చెర్లోపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్.బ్యూరో యూనిట్- 18 ప్రత్యేక శిబిరం చెర్లోపల్లి గ్రామంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వి.సి.ప్రొ.ఎం డి.భారతి, పాఠశాల డీన్ శాస్త్రాల ప్రొ.ఎం పి.సుజాతమ్మ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొ.ఎం. విద్యావతి, చెర్లోపల్లి గ్రామ సర్పంచ్ బి. సుభాషిణి, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాల హెచ్.ఎం.పి.సుజిని, ప్రోగ్రాం అధికారిణి డా.బి. హేమావతి, సెరికల్చర్ విభాగం అధ్యాపకులు పాల్గొని ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధికారి, వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమ ఉద్దేశాని వివరించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నాత పాఠశాల విద్యార్థులకు విద్యారంగంలో వివిధ రకాల యాప్‌ల ప్రాముఖ్యాన్ని వాటి వినియోగాన్ని, వారి భవిష్యత్తు అభివృద్ధి కోసం సాంకేతికత ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తెలియజేసారు.



శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లు

# దేవుడి భూముల జోలికొస్తే ఊరుకోం

**తుమ్మలగుంటలో 40 అక్రమ కట్టడాలు కూల్చివేత... తొందర్లో మరిన్ని కట్టడాలను కూల్చివేస్తాం**

**- సంబంధిత విద్యుత్ ,పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుంటాం**

**- త్వరలో ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మఠం భూములపై చర్యలు తీసుకుంటాం**

**- హథి రాంజీ మఠం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ కే రమేష్ నాయుడు**



మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ రమేష్‌నాయుడు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** దేవుడు భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని హథి రాంజీ మఠం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ కే రమేష్ నాయుడు హెచ్చరించారు.తిరుపతిహథి రాంజీ మఠం పరిపాలన భవనంలో బుధవారం మీడియా సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కే రమేష్ నాయుడు మాట్లాడుతూ హథి రాంజీ మఠానికి చెందిన దేవుడు భూముల జోలికి వస్తే ఇబ్బందులు గురికాక తప్పదన్నారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని 165 ఎకరాల హథి రాంజీ మఠానికి చెందిన భూముల్లో కొంతమంది లాండ్ మాఫియాగా చేరి పేదలకు ప్లాట్ల రూపంలో తక్కువ డబ్బులు తీసుకుని అమ్మి వేస్తున్నారని తెలియజేశారు. నిజానికి ఆ భూమి వారికి సంబంధించింది కాదని మఠానికి సర్వహక్కులు ఆ భూమిపై ఉన్నాయన్నారు. గత నెలలో ఐదు అక్రమ కట్టడాలను కూల్చివేసామని తిరిగి అక్రమ దారులు కట్టడం వలన బుధవారం వాటితో పాటు మరో 40 అక్రమ కట్టడాలను 8 జెసిబిల సాయంతో కూల్చివేసినట్లు చెప్పారు. ఇప్పటికే అక్రమ కట్టడా నిర్మాణదారులపై ఎస్పి ఆర్డీవో సంబంధిత విద్యుత్ పంచాయతీ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. పేదలు తక్కువ రేట్లకు మఠం భూములు వస్తున్నాయని కొనుక్కొని మోసపోవద్దని హితవు పలికారు. ఎప్పటికైనా మఠం భూముల జోలికొస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొంత మంది లాండ్ మాఫియా ఎమ్మెల్యే అనుచరులమని చెప్పుకుంటూ పేద ప్రజలకు మఠానికి చెందిన భూములను అమ్ముతున్నారని తెలిపారు. గత మహంతు అర్జున్ దాస్ కాలంలో జరిగిన అక్రమాలు వలన నేడు మఠానికి చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, నేటి రాష్ట్ర ప్రభుత్వంలో మఠం భూముల జోలికొస్తే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. త్వరలో పెద్ద బిల్డింగ్ ని కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా మఠానికి చెందిన భూముల స్థానాల్లో బోర్డులను నాటామని, మరిన్ని బోర్డులు నాటుతామని అన్నారు. అలాగే త్వరలో ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మఠానికి చెందిన భూములపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో ఆయనతోపాటు హథి రాంజి మఠం అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డిలా ఆఫీసర్ ఎస్.వి కవిత పాల్గొన్నారు.

# ఘనంగా శ్రామిక మహిళా దినోత్సవం



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఆర్ అశా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పిడిఎస్ఓ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ శ్రా మిక మహిళా దినోత్సవాన్ని జిల్లా కార్యదర్శి ఆర్.ఆష అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ సభలో శ్రీవిముక్తి సం ఘటన రాష్ట్ర నాయకులు జి.సునీత మాట్లాడుతూ ప్రేమ పే రిట, ర్యాగింగ్ పేరిట, కుల, మత ప్రాంతాల పేరిట వివక్ష కు, లైంగిక వేధింపులకు మహిళలు బలవుతున్నారు. అం తర్జాతీయ శ్రామిక మహిళా దినం స్ఫూర్తితో దేశంలో పసి పిల్లలపై, మహిళలపై సాగుతున్న అన్ని రకాల శారీరక, మానసిక లైంగిక వేధిం పులకు, అణిచివేతలకు, అత్యా చారాలకు, హత్య లకు పాల్పడు తున్నారు. దీనికి కారణ మవుతున్న విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న పాలకుల వి ధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, మహిళలు సన్నిద్ధం కావాలని కోరారు. డా. డి.గోవిందులు మాట్లాడుతూ అత్యా చారం హత్య జరిగి ప్రజల్లో ఆగ్రహం వెలువెత్తినప్పుడల్లా ని ర్భయ, దిశ వంటి చట్టాలు తీసుకొస్తూ, ఆడపిల్లల వస్త్రధారణ, వ్యవహార శైలే ఈ దాడులకి కారణమని చెప్తూ బాధి తులనే నిందితులను చేస్తున్నారు. దీనికి ప్రధాన మూల కారణమైన మద్యం, మత్తు పదార్థాలు, అశ్లీల సిని మాలను నిషేధించాలన్నారు. ఇలాంటివి ఘట నలు జరిగినప్పుడు దీనిపై ఏ నాయకుడు స్పందించడం లేదు. విద్యార్థులు మహిళలపై జరుగుతున్న అన్ని రకాల దాడులకు అసలు వాస్తవాలను అర్థం చేసు కొని వాటి నిర్మూలనకై విద్యార్థులు, మహిళలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు



శ్రీవారిని దర్శించుకున్న మిజోరం గవర్నర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు తిరుమల శ్రీవారిని దర్శిం చుకున్నారు. మంగళవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న గవర్నర్ కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**శ్రీవారి దర్శించుకున్న సినీ నటుడు సంపత్ రాజ్**



సంపత్‌రాజ్

**తిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ సినీనటుడు సంపత్‌రాజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు.

**కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం**

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ బ్యూరో యూనిట్ 20, బుచ్చినాయుడుపల్లిలో 7వ రోజు బుధవారం ప్రత్యేక శిబిరం వాలిడిక్టరీ కార్యక్ర మన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవకులచే స్వచ్ఛ భారత్ చేపట్టి, వారి పర్యవేక్షణలో చెత్త, ప్లాస్టిక్ వస్తువులను సేకరించి చెత్త ప్రదేశంలో పడేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.కె.రుక్మిణి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తుల నుండి అభిప్రాయాన్ని సేకరించారు. రంగోలి బహుమతులు, పాఠశాల పిల్లల కార్యాచరణ బహుమతులు పంపిణీ చేశారు. ఏడు రోజులు పాటు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని అవకాశం కల్పించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.కె.రుక్మిణి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతికి ధన్యవాదాలు తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.విద్యావతి పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్‌తో బాబు, పవన్‌కు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** బీసీల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీ డిక్లరేషన్ చేసి మేనిఫెస్టో విడుదల చేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు టిడిపి నేతలు బుధవారం 44వ డివిజన్ సుందరయ్య నగర్ లో పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో అణగారిన వర్గాలైన బీసీల అభ్యున్నతకు ఎంతో తోడ్పడుతుందన్నారు. బీసీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 50 సంవత్సరాలకే 4వేలు పించను, చంద్రన్న బీమా 10 లక్షలు, ఆదరణ పథకం కింద వారి వారి కుల వృత్తులకు 90శాతం సబ్సిడీతో ఆర్థికంగా ఎదగడానికి సహాయం సహాయం అందిస్తున్నారన్నారు. పెళ్లి కానుకలు, విదేశీ విద్య, బీసీ పరిరక్షణ చట్టం, రజకులకు స్థానిక దేవస్థానాలు ప్రభుత్వ వైద్యశాలు టిటిడి లాంటి ప్రతిష్టాత్మమైన ధార్మిక సంస్థల్లో కూడా వాషర్ మేన్ పోస్టుల కూడా రజకులకే ఇవ్వనున్నారని తెలిపారు.ఎక్కడైతే దోబీ ఘాట్లు ఉన్నాయో వాటిపై సర్వహక్కులు వారికే కల్పిస్తూ.. స్థానిక దేవస్థానం ట్రస్టు బోర్డులో సభ్యత్వం కూడా కల్పిస్తూ అద్భుతమైన అవకాశం ఇచ్చిన తెలుగుదేశం జనసేన నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి శంకర్, జిల్లా అధ్యక్షుడు అశోక్, పట్టణ అధ్యక్షులు వెంకటముని, జనసేన నాయకుడు సాయి, ధనుంజయ, మునిరత్నం, రమేష్, గోపాల్, జయంతి, వాణి, మల్లికార్జున్, సుజాత, భారతి, శైలజ, భాగ్య, నగేష్ ఆచారి, లక్ష్మి, వరలక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకులు వాలంటీర్లు

**- 17 మంది వాలంటీర్లకు సేవ మిత్ర పురస్కారలు**

**- ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సన్మానించిన మేయర్ డాక్టర్ శిరీష**



వాలంటీర్లను సన్మానిస్తున్న మేయర్ శిరీషా

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలిచి ప్రభుత్వ సంక్షేమలను ప్రజలకు చేరవేస్తూన్న వాలంటీర్లు ప్రజా సేవకులని మేయర్ డాక్టర్ శిరీష కొనియాడారు. 27వ డివిజన్ లో ఉత్తమ సేవ లందించిన 17 మంది వార్డు వాలం టీర్లకు సేవా మిత్ర పురస్కారాలకు ఎంపికయ్యారు. బుధవారం మేయర్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అదించిన వాలంటీర్లను ఘనంగా సత్కరించి వారి సేవలను అవలంబించి ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందించేందుకు సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చార న్నారు. ప్రజల ఇంటి ముంగిటికే స ంక్షేమ పథకాలు చేరువస్తున్న వారి సే వలను గుర్తిస్తూ ప్రోత్సహించాలని, స ంకల్పంతో నాలుగు సంవత్సరాలుగా వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర పు రస్కారాలు ప్రధానోత్సవం చేసి వారిని సన్మానిస్తున్నామన్నారు. ఉత్తమ వా లంటీర్లకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాలు అందజేశా మన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్డు సచివాలయ, వాలంటీర్లు వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సకాలంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రజల మన్ననలు మరింత పొందేల ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు భరణి యాదవ్, గోపాల్ రెడ్డి, చింతా రమేష్, గీతా యాదవ్, సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ గోపాల్ కృష్ణ, పల్లవి, ఉషారాణి, రేవతి, నిరంజన్ బాబు, రెడ్డి శేఖర్, గాయత్రి, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన 4,604 మంది రైతులకు రూ.2.78కోట్లు లబ్ధి - జిల్లా కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్ట ర్

**వెదురుకుప్పం,మేజర్ న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ 2023 వర్షాభావం- డిసెంబర్ మిచాంగ్ తుపాను పంట నష్ట పరిహారం కింద 4,604 మంది రైతులకు రూ. 2.78కోట్లు లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. ఖరీఫ్ 20 23 వర్షాభావ పరిస్థితులు, మిచాంగ్ తుఫాను ద్వారా జరిగిన పంట నష్ట పరిహారాన్ని ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రైతుల ఖాతాలకు నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని బుధవారం తాడేపల్లి లోని సిఎం క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో వీక్షించేందుకు మరియు జిల్లా స్థాయి కార్యక్రమములో భాగంగా చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు (జీడి నెల్లూరు) ఎం పి డి ఓ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెడ్.పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అం దిస్తున్న ఇన్పుట్ సబ్సిడీ ద్వారా జిల్లాలో ఖరీఫ్ 2023లో వర్షా భావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన 3,296 మ ంది రైతుల 1,184 హెక్టార్లకు రూ. 2 కోట్లు, డిసెంబర్ 20 23లో సంభవించిన మిచాంగ్ తుఫాను-2023 కారణం గా వ్యవసాయ పంట నష్టపోయిన 1,128 మంది రైతుల 420 హెక్టార్లకు రూ. 71 లక్షలు, ఉద్యాన పంట నష్టపోయిన 180 రైతుల 32 హెక్టార్లకు రూ. 5.6 లక్షలు మొత్తం 1,308 మంది రైతుల 452 హెక్టార్లకు రూ. 76.95 లక్షలు మొత్తం 4,604 మంది రైతులకు సంబంధించి 1,636 హెక్టార్లలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా రూ. 2.78 కోట్లు ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. జిల్లాలో 2019-20 నుండి ఇప్పటి వరకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా 42,668 మంది రైతులకు రూ. 19.62 కోట్లు అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గాల వారీగా ఇన్పుట్ సబ్సిడీ వివరాలు .ఖరీఫ్ 2023 నష్టపరిహారం వివరాలు. .పల మనేరు నియోజకవర్గంలోని 1,668 మంది రైతుల 589 హెక్టా ర్లకు ఒక కోటి రూపాయలు, పుంగనూరు నియోజకవర్గం లోని 449 మంది రైతుల 183 హెక్టార్లకు రూ. 31.18 లక్షలు, కుప్పం నియోజకవర్గంలోని 1,179 మంది రైతుల 412 హెక్టార్లకు రూ. 70 లక్షలు, మొత్తం 3,296 మంది రైతుల 1,184 హెక్టా ర్లకు రూ. 2.01 కోట్లు అని తెలిపారు. మిచాంగ్ తుఫాను-20 23 నష్టపరిహారం వివరాలు నియోజకవర్గాల వారీగా పూతల పట్టు నియోజక వర్గంలోని 53 మంది రైతుల 20 హెక్టార్లకు రూ. 3.33 లక్షలు, జి. డి నెల్లూరు నియోజక వర్గం లోని 282 మంది రైతుల 96 హెక్టార్లకు రూ .16.29 లక్షలు, నగరి ని యోజకవర్గంలోని 164 మంది రైతుల 47 హెక్టార్లకు రూ. 8 లక్షలు, పలమనేరు నియోజకవర్గం లోని 46 మంది రైతుల 17 హెక్టార్లకు రూ. 2.87 లక్షలు, పుంగనూరు నియోజ కవర్గం లోని 763 మంది రైతుల 272 హెక్టార్లకు రూ. 46.40 లక్షలు, మొత్తం 1,308 మంది రైతుల 452 హెక్టార్లకు రూ. 76. 95 లక్షలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వెంకటరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కోలా ఆనంద్ గెలుపు కోసం బీజేపీ నేతల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలుతో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు అలుపుకేరగకుండా పర్యటించి కోలా ఆనంద్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా తొట్టంబేడు మండలంలోని చియ్యవరం, బీసీ కాలనీ, చేమూరు గ్రామాల్లో ప్రతి ఓటరు యొక్క ఇంటికి వెళ్లి మోదీ సంక్షేమ పథకాల గురించి తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోదీ పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అవి అమలు జరుగుతున్నాయా లేదా అని వికసిత్ భారత్ సంకల్ప బస్ యాత్ర ద్వారా గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. 2020 సం.రం నుంచి 2029 సం.రం వరకు నరేంద్రమోదీ గారు ఉచిత రేషన్ బియ్యం పేదలకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. దేశం కోసం కేంద్రంలో నరేంద్రమోదీకీ మరొక్క మారు - శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్ కీ ఒక్కసారిగా అవకాశం కల్పించాలని ప్రతి ఒక్క ఓటరుని కోరుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, మండల ప్రధాన కార్యదర్శి కందాటి మునిరాజ, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, ఓబీసీమోర్చా పుచ్చకాయల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చిత్తికాటు బాలాజీ, కాశీ రాజనాల, యువమోర్చా మండల అధ్యక్షులు సింగమాల కుమార్, ప్రధాన కార్యదర్శి సూరా బిందు కుమార్ రాయల్, ఉపేటి రామయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

## మానవతా దృక్పథంతో స్పందించాలి : పులివర్తి సుధా రెడ్డి



మాట్లాడుతున్న పులివర్తి సుధారెడ్డి

**తిరుచానూరు (కలెక్టరేట్) మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దోచుకోవడానికి ఏ చిన్న అవకాశం వచ్చిన వదులుకోవడం లేదని చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి దుయ్యబట్టారు. తిరుపతి కలెక్టరేట్లో దామీనేడు ఇందిరమ్మ గృహాల వద్ద నివసించే స్థానికులు బయటయింపు కార్యక్రమం చేపట్టారు. వీరికి మద్దతుగా చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మద్దతు పలి కారు. స్థానికుల తరఫున జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు వినతి పత్రం సమర్పించారు ఈ సంద ర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ దామినేటి ఇందిరమ్మ గృహాల వద్ద దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజ్ సమస్యలను, తాగునీటి సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను తాయిలాలతో ఎలా లోబర్చుకోవాలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. దామినేడు ప్రజల కోసం తన సొంత నిధులతో పులివర్తి నాని వ్యర్థాలను తొలగించిన కూ డా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని ఆగ్రహించారు.

ఇప్పటికీ కూడా చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి చలించకుండా ఈ అవకా శాన్ని వినియోగించుకుని దాదాపుగా ఏడున్నర కోట్ల రూ పాయల నిధులను సున్నాలు వేసే నెపంతో కాజే యలనిచూస్తున్నారని ఆరోపించారు. ఆ టెండర్లను సైతం తన సొంతవారికి కట్టిపెట్టే ప్రయత్నం చేస్తున్నా రని ఆగ్రహించారు. ఈ బైటాయింపు కార్యక్రమం టి డిపి ముఖ్య నాయకులు, దామినేడు ఇందిరమ్మ గృహాల స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ ఆధ్వర్యంలో జయరాంరావు వీది, ఇందిరానగర్ ప్రాంతవాసులు వైసీపీ నుంచి యువత 200 కుటుంబాలు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది, ముస్లిం మైనారిటీలు,120 కుటుంబాలు, క్రిస్టియన్ 60 కుటుంబాలు, యువత 40, మంది పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది, బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మైనారిటీ కుటుంబాలకు స్వర్గీయ గోపాల కృష్ణారెడ్డి చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ ఈరోజు శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో మైనారిటీ కుటుంబాలకు కోట్ల విలువచేసే ఈద్గాలు, షాదీఖానాలు, మసీదులు, అదేవిధంగా ఆర్థికంగా ఆ కుటుంబాలను బలపరిచే దిశగా గోపాలన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం శ్రీకాళహస్తిలో ఒక చరిత్ర అని గుర్తు చేయడం జరిగింది, వివిధ పార్టీ నాయకులు ఎన్నికలల్లో వాగ్దానాలు చేసి మతాలను, కులాలను విచ్ఛిన్నం చేసే దిశగా లబ్ధి పొందారే తప్ప ఆర్థికంగా బలపడే దిశగా ఏ ఒక్కరు కృషి చేయలేదని రాబోవు రోజుల్లో ముస్లిం మైనారిటీలకు, క్రిస్టియన్ మైనారిటీలకు, మరియు యువతకు నేను ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహిస్తానని చరిత్రలో నిలిచిపోయే విధంగా గోపాలన్న స్ఫూర్తితో నా ప్రణాళికలు ఉంటాయని మైనారిటీ కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైసీపీ నుంచి బాబు,బషీర్, సంపత్, చరణ్ శ్రీ,జాకీర్, అల్లి, బవాజన్, చిన్నా, మురళి, షకీర్, అఫ్రీద్, అల్తాఫ్, వారి మిత్ర బృందం, 200 కుటుంబాలు తే.దే.పా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, వాకచర్ల గురప్ప శెట్టి, ప్రసాద్, డివి నారాయణ, ఖాదర్ బాషా, రఫీ, మహమ్మద్, యశ్వంత్, మణికంఠ, వివేక్, రాకేష్, మహేష్, లోకేష్, నవీన్, రాజేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయోధ్యకు నూతన ట్రైన్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నుంచి అయోధ్యకు దక్షిణ మధ్య రైల్వే నూతన ట్రైన్ ను ప్రారంభించింది. ఆస్తా స్పెషల్ పేరుతో దక్షిణ మధ్య రైల్వే తిరుపతి నుంచి అయోధ్య దాం జంక్షన్ వరకు సరికొత్త ప్యాకేజీ తో నూతన ట్రైన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ట్రైన్ ను బుధవారం తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కొప్పుల సత్యనారాయణ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్, అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. 2440 రూపాయల ప్యాకేజీ ధరతో రవాణా, వసతి, భోజన సదుపాయాలను రైల్వే శాఖ కల్పిస్తోంది. తిరుపతి నుంచి దాదాపు 500 మంది భక్తులు అయోధ్యకు ఈ ట్రైన్ లో పయనమయ్యారు. ఈ సందర్భంగా అయోధ్యకు బయలుదేరిన ట్రైన్ లోని ప్రయాణికులకు బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బిస్కెట్లు, పండ్లు, ఫలహారాలను అందించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ దివ్య భవ్య మందిరంలో కొలువుతీరిన బాల రామున్ని దర్శించుకోవడానికి అయోధ్య వరకు ప్రత్యేక ట్రైన్ ఏర్పాటుచేసిన నరేంద్ర మోడీ, రైల్వే శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అయోధ్యకు వెళ్లి బాల రామున్ని దర్శించుకుని అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్, వీరపనేని పద్మ, వేదవతి రాయల్, ప్రశాంతి, రాజు, టీ.సుబ్రహ్మణ్యం రెడ్డి, నరేష్, అజయ్ కుమార్, బిజెపి నాయకులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.



ప్రయాణికులకు పండ్లను అందచేస్తున్న దృశ్యం

## తిరుపతిలో ఐటిడిఏ ప్రధాన హెడ్ క్వార్టర్‌ను ఏర్పాటు చేయండి

### రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ కు మూడే హరి చౌహాన్ నాయక్ వినతి



వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ ప్రాంతంలో సుమారు 16 లక్షలు మంది గిరిజనులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం తిరుపతిలో ఐటిడిఏ ప్రధాన క్వార్టర్స్ ను ఏర్పాటు చేయాలని గిరిజన బంజారా రాష్ట్ర అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం అమరావతిలోనీ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ గుండా సురేంద్రను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలో గిరిజనులు 16 లక్షల మంది జనాభా ఉన్నారు. అందులో గిరిజన్లో అనేక ఉప కులాలు ప్లైన్ ఏరియాలో నివసిస్తున్నారు. ప్రత్యేకంగా గిరిజన కులాల్లో ఎరుకుల, సుగాలి, నక్కలు ఉప కులాలు వారి కోసం ఐటీడీఏ లేవు. ఎందుకంటే యానాది వారి కోసం ప్రభుత్వం వారు ఐటిడిఏ కార్యాలయం నెల్లూరులో ఉంది. చెంచు వారికోసం శ్రీశైలంలో ఐ డి టి కార్యాలయం ఉంది. కానీ ప్రధానంగా వెనకబడిన కులాలైన సుగాలి, ఎరుకల, నక్కల వారికి న్యాయం జరగడం లేదు. గిరిజనుల ప్రధాన సమస్య ప్లేన్ ఏరియాగా ఉన్న తిరుపతి అన్నమయ్య జిల్లాలలో ఐటిడిఏ హెడ్ కోటర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరేమన్నారు. ప్రాంతమైన తిరుపతి చిత్తూరు రాయచోటి నగరాలలో అత్యధికంగా గిరిజన జనాభా జీవనం సాగిస్తున్నారన్నారు. కానీ వారి కోసం ప్లేన్ ఏరియా ఐటీడీఏ హెడ్ కోటర్స్ లేనందు వలన రాష్ట్రంలో గిరిజనులు అనేక సమస్యలు బాధపడుతున్నారు. వారికోసం విజయవాడలో ఉన్న ప్లెయిన్ ఏరియా ఐటీడీఏ చాలావరకు గిరిజన తెగలకు చెందిన వారికి తెలియదు అన్నారు. గిరిజనుల అభ్యున్నతకు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి నగరంలో ఐటీడీఏ హెడ్ కోటర్స్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ట్రైకర్ చైర్మన్ గుండా సురేంద్ర సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయక్, ప్రతాప్, సుదర్శన్ గిరిజనులు పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేనతోనే బీసీలకు అండ

## - టీడీపీ బీసీ డిక్లరేషన్‌తో బీసీలందరికీ న్యాయం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు లబ్ధి చేకూరుతుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ప్రశంసలు కురిపించారు. మంగళగిరిలో నిర్వహించిన 'జయహో బీసీ' సభలో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ బీసీ డిక్లరేషన్ ను విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి, జనసేన నేతలు పాలాభిషేకం నిర్వహించి బిసి డిక్లరేషన్‌పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించారన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం చేస్తామని, పది నెలల క్రితమే ప్రకటించిన దాన్ని డిక్లరేషన్‌లో చేర్చడం జరిగిందన్నారు. జగన్ పాలనలో 300 మందికి పైగా బీసీలు దారుణ హత్యకు గురయ్యారని, దాడులు, దౌర్జన్యాల నుంచి బీసీలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ఇరు పార్టీల అధినేతలు తెలపడం శుభ పరిణామం అన్నారు. బీసీ వర్గాలకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో బీసీ వర్గాలపై అక్రమ కేసులు, వేధింపులకు గురయ్యారని వాపోయారు. బీసీ అంటే బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ కాదు బ్యాక్ బోన్ ఆఫ్ టిడిపి అని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్‌లో పది పాయింట్లు బీసీ వర్గాలకు ఆనందాన్ని నింపే అన్నారు. పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ బీసీ వర్గాలకు రాజకీయ స్వాతంత్రం తెచ్చింది టిడిపి అని, దాన్ని అమలు చేస్తున్న ఏకక నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. బీసీల రుణం తీర్చుకునే విధంగా చంద్రబాబు ప్రకటించిన డిక్లరేషన్ ప్రతి ఒక్క బీసీ సోదరుడు హర్షిస్తున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల వారికి 50 ఏళ్లకే పింఛను అమలు చేస్తామని తెలుగుదేశం, జనసేన అధినేతలు ప్రకటించడం జరిగిందన్నారు. చంద్రన్న బీమా కింద 10 లక్షలు అందిస్తామని, స్వయం ఉపాధి కింద బీసీలకు పది వేల కోట్ల ఆర్థిక సాయం అందిస్తామని ఇరువురు నేతలు హామీ ఇచ్చారు. ఆదరణ పథకాలు, ఈ కళ్యాణమస్తు ఇలా అనేక పథకాలు బీసీలలో ఆనందాన్ని నింపాయిన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీ సబ్‌ప్లాన్ నిధులను వారి కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో సీఎం జగన్ బిసిలకు 10శాతం రిజర్వేషన్స్ తగ్గించారు. దాదాపు 16,800 బీసీల పోస్టులను తొలగించి రాజకీయంగా బీసీలను అణగదొక్కిరన్నారు. బీసీ సబ్ ప్లాన్ వంటివి ఎన్నో బీసీ డిక్లరేషన్లో పొందుపరిచారఅని, రాబోయే రోజుల్లో బీసీలకు ఎంతో ఉపయోగపడి రాజకీయంగా ఎదుగుదలకు ప్రోత్సహించిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరిస్తమని, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇరుపార్టీలు హామీ ఇచ్చాయిన్నారు. బీసీ డిక్లరేషన్ బీసీల జీవితాల్లో వెలుగు నింపబోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, పులిగోరు మురళి కృష్ణారెడ్డి, ఊట్ల సురేందర్ నాయుడు, పుష్పవతి యాదవ్, బిజీ కే యాదవ్, ఆనంద్ యాదవ్, మునిశేఖర్ రాయల్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనారు మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఉపాధ్యక్షులు బాబ్జి, జగన్నాథం, కరాటే చంద్ర, రుద్ర కొట్టి సదాశివం, పత్తిపాటి వివేక్, చెంబుకూరు రాజయ్య, సత్తు మధు సూదన్ యాదవ్, సుబ్బు యాదవ్, మేడుకుర్తి విశ్వనాథం, జ్ఞాన శేఖర్ ముదిరాజ్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.





తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

# రైల్వే స్టేషన్ మౌలిక సదుపాయాలు మెరుగుపరచండి

## - బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు కొల్లా చిట్టి బాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని రైల్వే స్టేషన్ నందు మౌలిక సదుపాయాలను మెరుగపరచాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ ధనంజయులుకు బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. బుదవారం నగరంలోని స్థానిక చిత్తూరు రైల్వే స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేయడానికి రావడం జరిగిందని, ఇందులో భాగంగా కొల్లా చిట్టి బాబు అధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రతినిధి బృందం వారిని కలిసి చిత్తూరు రైల్వే స్టేషన్ లోని మౌలిక సమస్యలు, కనీస వసతులపై అభ్యర్ధన చేశారు. ఈ సందర్భంగా చిట్టి బాబు అదనపు జనరల్ మేనేజర్‌తో మాట్లాడుతూ చెన్నై నుండి మదనపల్లికి కేటాయించిన రైలును నడపాలని, చెన్నై నుండి వేలూరు కంటోన్మెంట్ వరకు నడుస్తున్న రైలును చిత్తూరు వరకు ఎక్స్టెండ్ చేయాలని, జిల్లా ప్రధాన కేంద్రమైన చిత్తూరులో, హౌరా యశ్వంతపూర్, కన్యాకుమారి పూనా, తిరుపతి రామేశ్వరం, హటియ యశ్వంతపూర్, రామేశ్వరం వోఖా, హౌరా పాండిచ్చేరి రైళ్లను స్టార్ట్ చేయాలని కోరారు. అలాగే రెండు మూడు ప్లాట్ ఫామ్‌లపై రూఫ్ వెంటనే వేయాలని, స్టేషన్ కు దక్షిణ భాగంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లిఫ్ట్ ను ఏర్పాటు చేయాలని, కలెక్టర్ బంగ్లా నుండి మెసానిక్ గ్రౌండ్‌కు వెళ్లే దారిలో రైల్వే గేటును తీసేసి ఇదివరకే మంజూరైన రైలు ఓవర్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం.జి రామభద్ర, బ్రహ్మానంద రెడ్డి, తోట పాలెం వెంకటేష్, కరుణాకర్ సిద్దు, రాసం ఉదయ్, సునీల్ కుమార్, జయచంద్ర, రెడ్డి మస్తాన్, విహెచ్పి వేలు, కృష్ణ సింగ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ ధనంజయులుకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు చిట్టి బాబు

# సిసి రోడ్లు, డ్రైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే భూమన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నగర పరిధిలోని సప్తగిరి నగర్, తాతయ్యగుంట ప్రాంతాల్లో బుధవారం ఎమ్మెల్యే, టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను, డ్రైన్లను మేయర్ డాక్టర్ శిరీషతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్లోని సప్తగిరి నగర్, ప్రసంతి నగర్, యశోధ నగర్లో 77 లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజి లైన్, సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా 11వ డివిజన్ తాతయ్యగుంట నందు 48 లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజి లైన్, సిసి రోడ్డును కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతి నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ కౌన్సిల్ నిర్వహిస్తుందని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమాల్లో 43వ డివిజన్ కార్పొరేటర్ రాధా మురళీ యాదవ్, 11వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికా రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్, డిఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, నాయకులు మురళీ యాదవ్, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, గీతా యాదవ్ పాల్గొన్నారు.



# రేపు శ్రీ కపిలేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 8వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు రథోత్సవం(భోగితేరు), ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం చేపడతారు. సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు విశేషమైన నంది వాహనసేవ జరుగనున్నాయి. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. మార్చి 9వ తేదీ శనివారం తెల్లవారుజామున 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో భక్తిసంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి 9న శివపార్వతుల కల్యాణం, శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన శనివారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) అప్పటికప్పుడు రూ.250లు చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

# చంద్రన్న చిత్రపటానికి పాలాభిషేకం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు పెద్దలు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం మంగళగిరి నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరాధాచారి మాట్లాడుతూ పత్రిక ముఖంగా తెలియజేశారు. చంద్రబాబు నాయుడు బీసీల అభివృద్ధి ప్రధాన ధ్యేయమంగా అట్టడుగు స్థాయి నుంచి అభివృద్ధి స్థాయి కొరకు అనేక కులవృత్తులను కుల అభివృద్ధి కొరకు ప్రోత్సాహం కల్పించేందుకు అనేక కులాలకు అనేక హామీలను ప్రకటిస్తూ అదేవిధంగా బీసీలకు 50 సంవత్సరాలకే 4000 పెన్షన్ విధానం ప్రకటిస్తూ బీసీల కొరకు ప్రత్యేక బీసీ రక్షణ చట్టం ప్రవేశించారు మన యొక్క బీసీ కులాలకు వెన్నుదన్నుగా నిలిచినటువంటి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సందర్భంలో భాగంగా ఈ రోజు తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో పెద్దలు బీసీల ఆపద్బంధువు అయినా నారా చంద్రబాబు నాయుడుకి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు దొరై రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి,గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి నెమలూరు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ యువత ప్రతాప్,భాస్కర్ గౌడ్, చెల్లు రాఘవులు, భాస్కర్ ముదిరాజ్, మణి ముదిరాజ్, గోవిందరాజు, రామచంద్రయ్య, మురళి, సురేంద్ర యాదవ్, ఈశ్వర్ రెడ్డి,చింత గింజల సునీల్ కుమార్, గోపాల్,రవి ఆచారి, భోస్, అశోక్, దొరస్వామి, రజాలి భేగ్ తదితరులు పాల్గొన్నారు.




చంద్రబాబుకు పాలాభిషేకం చేస్తున్న శ్రీకాళహస్తి బీసీ నాయకులు



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి-ప్రిన్సిపాల్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పచ్చికాపలం ప్రభుత్వ వైఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద కోరారు. బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మరియు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ సంయుక్తంగా నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కుగా భావించి, ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ఉచిత ప్రభుత్వ వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల, మండలంలోని నారగల్లు గ్రామ పరిధిలో బుధవారం ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇస్తారన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, సుమతి, కవిత, గీత ,తమరై, శిరీష, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## వికలాంగుల సింహగర్జన విజయవంతం చేయండి

**సోమల,మేజర్ న్యూస్:** వికలాంగుల సింహగర్జన మార్చి 9వ తేదీ గుంటూరులో జరగనున్నదని సింహగర్జన విజయవంతం కోసం విక లాంగులు వేలాదిగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక ప్రతిభావంతులతో కలిసి వికలాంగుల సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వికలాంగులు వృద్ధులకు పింఛన్లు అందజేయాలని ప్రభుత్వాలతో పోరాడి ఆరోగ్యశ్రీని పింఛన్లను అమలు అయ్యేవిధంగా చేశారని ఆయన పిలుపుమేరకు ఈనెల తొమ్మిదవ తేదీ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో సింహ గర్జన నిర్వహించను న్నారని సభను విజయ వంతం చేయడానికి విక లాంగులు వేలాదిగా తర లిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు ప్రభు కుమార్, ఎంఎస్పి మండల అధ్యక్షులు ప్రకాష్, సీనియర్ నాయకులు వెంకటరామయ్య, మణి నాగేంద్ర నారాయణ రమణ ప్రత్యేక ప్రతిభావంతులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాటూరి మురళి

# ఆ పార్టీలో బలిజలకు ప్రాధాన్యత లేదు

## ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

**చిత్తూరు అర్బన్ మేజర్:** వైకాపాలు బలిజలకు ప్రాధాన్యత లేదని చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు అసహనాన్ని వ్యక్తం చేశారు. దాదాపు 5 సంవత్సరాలపాటు కష్టపడి పని చేసిన తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని అందుకే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక లక్ష్మీ నగర్ కాలనీలోని తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాటు ఒక్క పనిని కూడా చేసుకోలేకపోయినట్లు తెలిపారు. నియోజక వర్గంలో అభివృద్ధి పనుల కోసం రూపాయి కూడా కేటాయించలేదన్నారు. చిత్తూరు అభివృద్ధి కోసం జగన్ ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తెలిపారు. కాంట్రాక్టర్ గా ఉన్న తన బిల్లులు కూడా 77 కోట్ల రూపాయలు పెండింగ్ పెట్టారన్నారు. రాజ్యసభ ఇస్తామని మాట తప్పడం వలిజలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లనే పార్టీని వేడాల్సి వస్తోందని చెప్పారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి గురువారం జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.



వైకాపాకి రాజీనామా చేస్తున్నట్లు ధ్రువీకరణ పత్రాన్ని చూపిస్తున్న ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు.

## సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ప్రభుత్వం రావాలి

**- వైయస్ఆర్ పార్టీ సమన్వయకర్త విజయనందరెడ్డి**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని సి బండపల్లి పంచాయతీ నందు బుధవారం వైయస్సార్ పార్టీ సమన్వయకర్త విజయానంద రెడ్డి విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా విజయానంద రెడ్డి ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే మళ్ళీ జగన్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరాకే నేను మళ్ళీ ప్రజల్లో వచ్చి ఓటు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా తెలిపారు. చెప్పి, చెప్పినట్లే చేసిన నేత జననేతను మళ్ళీ గెలిపించే బాధ్యత మనదేనని ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ అమూల్యమైన ఓటును వైఎస్ఆర్సిపి పార్టీకే వేసి మళ్లీ గెలిపించి ప్రజల్లో చైతన్యం తేవాలని ఆయన ప్రజలకు వివరించారు .2024 ఎన్నికల్లో కురుక్షేత్ర మహాసంగ్రామానికి సిద్ధంగా కావాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. జగనన్న నాయకత్వాన్ని మరింత బలోపేతం చేద్దామని జగనన్నత కలిసి భవిష్యత్తు అభివృద్ధి వైపు అడుగుల వేద్దామని ఆయన ప్రజలకు సూచించారు. నిరుపేదలకు ఉజ్వల భవిష్యత్తును అందించగల ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అందుకే మీ ఓటును సద్వినియోగం చేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. పొలాల వద్ద కూలీలతో సమస్యలు అడిగి తెలుసుకొని ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకే వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి చూసి ఓటు వేయాలన్నదే తమ ధ్యేయమని సమన్వయకర్త విజయానందరెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారంలో సాగించారు. కార్యక్రమంలో వైసీపీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్. మండల యూత్ ప్రెసిడెంట్ శింబు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయకొండలో వేలం పాట వాయిదా

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండలో బుధవారం జరిగిన పలు వేలం పాటలు వాయిదా అమ్మవారి సన్నిధానంలో తొమ్మిది వనరులకు వేలం పాటలు నిర్వహించారు మధుపుదారుల నుంచి సరైన వేలంపాట రానందున వాయిదా వేసినట్లు ఈవో చంద్రమౌళి తెలిపారు ఈనెల 18న మరల వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి సభ్యులు భారతి రాజేష్ రామ్ దాస్ లక్ష్మీదేవి అమ్మ మదనపల్లి డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ షేక్ ఫరీద్ బాబాకు ఘన సత్కారం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో నందిఅవార్డు అందుకున్న పట్టణానికి చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబాను దుశాల్వతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన శిలంబం వరల్డ్ ఫెడరేషన్, ఆదిదేవర ఫౌండేషన్ చైర్మన్, ఆదినారాయణ. బుధవారం రేణిగుంట పట్టణంలోని షేక్‌ఫరీద్‌బాబా కార్యాలయంలో కలసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టవంతమైన నంది అవార్డును మన రేణిగుంట పట్టణ వాస్తవ్యులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా ఢిల్లీలో తీసుకోవడం పట్టణానికి ఊరికి, ఎంతో మన్నెలతో, కూడిన ప్రాముఖ్యతను తెచ్చి పెట్టడం చెందుతుందని తెలిపారు. అనంతరం డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ శిలంబం (కర్రసాము) వరల్డ్ ఫెడరేషన్ ను స్థాపించి ముఖ్యంగా మహిళలకు తమ భద్రతను తామే రక్షించుకునే విధంగా సమాజంలో మెలగాలని ఒక గొప్ప సంకల్పంతో ఆదిదేవర ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ ఆంధ్ర, తమిళనాడు, మహారాష్ట్ర, పాండిచ్చేరి, బెంగళూరు, వంటి రాష్ట్రాలలో పలు విద్యాసంస్థలకు వెళ్లి మహిళలకు కర్రసాము, కుస్తీ, కరాటి, యుద్ధ ప్రాతిపదిక విద్యలను నేర్పి ఎంతోమంది విద్యార్థినులకు తమ అసోసియేషన్ ద్వారా సర్టిఫికెట్లను అందజేసిన ఘనత వీరికే చెందుతుందని ముఖ్యంగా ఇంతటి మహాను భావుడు మన రేణిగుంట పట్టణంలో ఉన్నారంటే నమ్మక సత్యముగా భావిస్తున్నానని అలాగే తన సొంత నిధులతో ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మహిళలకు వారి యొక్క భద్ర తను కాపాడుకునే శిక్షను ఇస్తున్నటువంటి వీరు ఎందరికో స్ఫూర్తిని వారిలో ధైర్యాన్ని నింపుతున్నారని తెలిపారు. ఢిల్లీలో నంది అవార్డు అందుకున్న రోజు నుండి తమ ఆఫీస్ వద్ద, ఇంటి వద్ద ,భారీగా కళా కారులు పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, సేవ మూర్తులు, ఆయన వద్దకు చేరుకొని ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ తమ దైన శైలిలో సన్మానిస్తూ ప్రశంసలను అందిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో ఘట్టమనేని మునిరాజా నాయుడు, చెర్లోపల్లి సతీష్ తదితరు లు పాల్గొన్నారు.

## గుడిపాల ఎంపిడివో, ఏవోకు నోటీస్‌ల జారీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ నుండి గుడిపాల ఎంపిడివో, ఏవో నోటీస్లు జారీ అయ్యాయి. ఈ నెల 7 వ తేది హాజరు కావాల్సిందిగా ఆ నోటీస్ లో పేర్కొన్నారు. వివరాలకు వెళ్తే గుడిపాల మండలంలోని పాపిశెట్టిపల్లి కాలనీ కి చెందిన నంబిక్ రాజ్ సమాచార హక్కు చట్టం కింద సమాచారం కావల్సిందిగా 8 సెప్టెంబర్ 2023 న దరఖాస్తు చేసుకున్నాడు.సరైన కాల వ్యవధి లో సమాచారం ఇవ్వకపోవడంతో అప్పిలేట్ అథారిటీ కి అప్పీల్ చేసుకున్నాడు.అక్కడ నుండి సరైన సమాచారం రాకపోవడంతో కమిషన్‌కు దరఖాస్తు చేసుకోవడంతో వారి నుండి పౌర సమాచార అధికారి అయిన గుడిపాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,అప్పిలెట్ అథారిటీ అధికారి అయిన గుడిపాల ఎంపిడిఓకి నోటీస్ రావడం జరిగింది. సమాచార హక్కు చట్టంపై నిర్లక్ష్యం వహించిన ఏ అధికారి అయిన కమిషన్ ముందు హాజరవాల్సిందే.

## క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి వచ్చింది ప్రధానోపాధ్యాయులు నరేంద్ర అన్నారు. కార్వేటి నగరం మండలం సిడి కండిగ పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సరస్వతీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పదో తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి ప్రతి ఒక్కరు 100% ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అలరించిన చిన్నారుల భక్తి రంజని

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో బుధవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి పట్టణం దిస్కూల్ లో చదువుతున్న సి.కీర్తనారెడ్డి, సి. విమలేష్ రెడ్డి అనే చిన్నారులు అలరించిన భక్తి రంజని కార్యక్రమం ఆహూతులను అలరించింది. ఈ చిన్నారులు ఐదు భక్తి గీతాలు ఆలపించారు. ఇవి ఆహూతులను ఎంతో ఆకట్టుకున్నాయి. అతి చిన్న వయసులోనే ఈ చిన్నారులు మంచి స్వరంతో ఆలపించడం చూసి పలువురు వారిని అభినందించారు. భక్తి రంజని కార్యక్రమం ముగిసిన తరువాత ఈ చిన్నారులను ఆలయ అధికారులు సత్కరించి ముక్కంటి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై వేదవిద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే.హెచ్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వేద విద్యార్థులకు రామేశ్వర సభా ప్రాంగణంలో బుధవారం ఓటరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఆచార్య రాధా గోవింద్ త్రిపాఠి పాల్గొని ఓటు ఒకఆయుధం అని ఒక శక్తి అని ఆ ఓటుని నమోదు చేసుకొని, రానున్న ఎన్నికలలో తమ ఓటుని వినియోగించుకొని, విలువైన అభ్యర్థులను ఎన్నుకొని సురక్షితమైన దేశాన్ని తయారు చేసుకోవాలని తెలిపారు. ఈ ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని అత్యంత ప్రధానమైన హక్కు అని తెలియజేసి అందరి చేత ఓటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ డా.బ్రహ్మాచార్యులు ముఖ్య పరీక్షనిర్వహణాధికారి డా.పురుషోత్తమాచార్యులు, సహాయ సంచాలకులు డా.పి నీలకంఠం డా. భరత్ శేఖరాచార్యులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మేము సిద్ధం.. జగనన్నను గెలిపించేందుకు మా ఊరు సిద్ధం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారు మేము సిద్ధం మా జగనన్నను గెలిపించేందుకు మా ఊరి సిద్ధం అంటూ గ్రామస్తులు నినదించారు. బుధవారం మండలంలోని పరికి దొన గడ్డంవారి పల్లి పెద్దకొండమరి వెంగళపల్లి పెద్ద ఎల్లకుంట్ల చౌడేపల్లి తదితర గ్రామపంచాయతీలో మేము సిద్ధం ఎన్నికలకు మా బూతు సిద్ధం కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధిని ప్రతి గ్రామంలోనూ తీసుకొని రాబోయే ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషి చేయాలని రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మునితుకారం జడ్పిటిసి నడింపల్లి దామోదరరాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి మండల వైకాపా అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్ రెడ్డి. సింగిల్ విండో అధ్యక్షుడు రవి చంద్రారెడ్డి, వైకాపా సేవాదళ్ కార్యదర్శి హరీష్ రాయులు. తొండ శ్రీరాములు, రూపారేఖ, యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య, అయా పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిప్యూటీ తహశీల్దార్‌గా లీలావతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం డిప్యూటీ తాసిల్దార్‌గా లీలావతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీపతి పదవి విరమణ కావడంతో, ఈమె గతంలో భూ సర్వే డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతి పై కార్ పెట్టినారు డిప్యూటీ తాసిల్దార్‌గా పదవి చేపట్టారు. ఈ సందర్భంగా ఆ మాటలతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈమెకు తాసిల్దార్ పుష్ప కుమారి సిబ్బంది అభినందించారు.



# ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు

### నా మొదట ఓటు దేశానికే అవగాహనలో విద్యార్థులు ప్రతిజ్ఞ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని దేశ నిర్మాణానికి కృషి చేయాలని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 నుంచి ఈనెల ఆరో తేదీ వరకు జరుగుతున్న మేరా పహలా ఓట్ దేశ్ కేలియే (మై ఫస్ట్ ఓట్ ఫర్‌ది నేషన్) భాగంగా బుధవారం విశ్వవిద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో అధికారులందరూ కూడా ఓటర్ హక్కు పై అవగాహన కల్పించి ప్రతి చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం యొక్క వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్సార్ కృష్ణమూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.జె.రమాశ్రీ, కోఆర్డినేటర్ డా.కనపాల కుమార్, ఇతర అధికారులు పాల్గొని విద్యార్థులచే ఓటర్ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి.రాఘవచార్యులు మాట్లాడుతూ ఓటు అనేటువంటిది మనకు భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు అని అటువంటి ఓటు హక్కుని అందరూ చక్కగా వినియోగించుకుని భారతదేశ నిర్మాణానికి పాటుపడాలని తెలియజేశారు. విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె. రమాశ్రీ మాట్లాడుతూ ఓటు అనేటువంటిది మనకు లభించినటువంటి ఒక ఆయుధమని, ఆ ఓటు అనే ఆయుధంతో ఉత్తమ సమాజాన్ని నిర్మించవచ్చని, అందువల్ల ప్రతి విద్యార్థి కూడా ఎవరైతే ఓటు రిజిస్ట్రేషన్ చేసుకోలేదు వాళ్ళు ఓటర్ రిజిస్ట్రేషన్ చేసుకుని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఫైనాన్స్ ఆఫీసర్ ప్రొ.సి.రాఘవన్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి ఒక్కరికి లభించిన గొప్ప ఆయుధమని దానిని చక్కగా ఉపయోగించుకోవాలని, నోటుకు ఆశపడి ఓట్లు గనక అమ్ముకున్నట్లయితే మీ జీవితాన్ని, దేశం భవిష్యత్తును మీరు అమ్మినట్లేనని అవుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు కూడా ఓటు చక్కగా వినియోగించుకుని, ఉత్తమ రాష్ట్ర నిర్మాణంకు కృషి చేయాలని తెలియజేశారు. స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొ.సి.దక్షిణామూర్తి మాట్లాడుతూ అందరూ కూడా ఓటు ద్వారా దేశ భవిష్యత్తుకు, అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి సంయోజకులుగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.కనపాల కుమార్ వ్యవహరించి, ఈ వారం రోజులపాటు చక్కగా ఈ మేర పహల ఓట్ దేశ్ కేలియే కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థుల్లో ఓటు పట్ల చైతన్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలోఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎస్.వైష్ణవి, డా.బుల్టి దాస్, డా.పరిమిత పండా, డా.తపన్ కుమార్ గడై ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ పాల్గొన్నారు.



# తుడా క్వాటర్స్ ప్రాంతంలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలి

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలో జగనన్న పట్టాదారులకి చిందేపల్లిలో కాకుండా..గతంలో తుడా క్వార్టర్స్ ప్రాంతంలో కేటాయించిన చోటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం మంగళం ఆర్టిఓ ఆఫీస్ పక్కన సిపిఎం ఆధ్వర్యంలో 36 గంటలు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. దీక్షలకు తెలుగుదేశం పార్టీ నేతలు సుబ్రహ్మణ్యం యాదవ్,తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ బీసీసీఎల్ ఉపాధ్యక్షులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలో జగనన్న పట్టాదారులందరికీ తుడా క్వార్టర్స్ ప్రాంతంలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దా దాపు 30 కిలోమీటర్ల ఉన్న చిందేపల్లిలో ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ వాసులకు జగనన్న స్థలాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకొని ఇల్లు లేని పేదలందరికీ పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆక్రమణకు గురైన భూముల వివరాలను బయటపెడతామని హెచ్చరించారు. ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.




టీడీపీ నాయకుడు సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ పేదలందరికీ స్థానికంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. పేదలు చేస్తున్న పోరాటానికి తెలుగుదేశం పార్టీ తరఫున సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తున్నట్లు తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే. వేణుగోపాల్ మాట్లాడుతూ 36 గంటల నిరసన దీక్షలకు అందరూ మద్దతిచ్చి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి. సుబ్రమణ్యం, ఎం.మాధవ్,పి.బుజ్జి,డి. పార్థసారధి రెడ్డి, మునిరత్నం, చిన్న వెంకటయ్య,మోదిన్, బాదుల్లా, వెంకటేష్ పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సోమల,మేజర్ న్యూస్:** రానున్న పదవ తరగతి పదిరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి బాగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎంఈఓ శివరత్నమ్మ కోరారు. బుధవారం మండల కేంద్రమైన సోమలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ శివరత్న మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు మంచి భోజనం విద్యా సామాగ్రి అందజేస్తూ ఉన్నదని వీటన్నిటిని ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు జ్యోతీశ్వరుడు, హరినాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు కరుణానిధి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు నిర్వహణలో భాగంగా ఎస్ ఎస్ సి సిమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య చౌడేపల్లి జడ్పీ హైస్కూలు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈనెల 18వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనుండగా ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు నాడు నేడు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు నాడు నేడు పనుల ద్వారా ఇప్పటికే కంప్లీట్ అయినటువంటి బిల్డింగ్స్ కు డోర్స్ మరియు విండోస్ ను తక్షణమే రెడీ చేయాలని ఆదేశించడం జరిగింది. పరీక్షకు హాజరగు విద్యార్థులకు కల్పించవలసినటువంటి వసతుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి రామకృష్ణ సి ఆర్ పి రఘు ఉపాధ్యాయులు మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.



# శ్రీసిటీని సందర్శించిన మిజోరాం గవర్నర్

**- పారిశ్రామిక ప్రగతి, నైపుణ్యాభివృద్ధి చర్యలపై ప్రశంస**

**- మిజోరాం యువతకు ఉద్యోగ, నైపుణ్య శిక్షణ తోడ్పాటుకు పిలుపు**

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి,కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలను మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు ప్రశంసించారు. బుధవారం మధ్యాహ్నం శ్రీసిటీని సందర్శించిన గవర్నర్ కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు.శ్రీసిటీలో మొట్టమొదటి గవర్నర్ పర్యటన ఇదే అని పేర్కొన్న శ్రీసిటీ ఎండీ, ఈ పర్యటనను తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామని అన్నారు.అలాగే డా.హరి బాబుతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. శ్రీసిటీ మరింత అభివృద్ధికి గవర్నర్ విలువైన సూచనలు, సలహాలకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీసిటీలోని పరిశ్రమల సీఈఓల సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ,తన పర్యటన ఉద్దేశ్యాన్ని వారికి వివరించారు.దశలవారీగా అర్హత కలిగిన మిజోరాం యువతకు ఉద్యోగ,నైపుణ్యాభివృద్ధి అవకాశాలను కల్పించడం తన ప్రాధాన్యత అంశంగా ఆయన స్పష్టం చేశారు.శ్రీసిటీ అద్భుతమైన మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణాన్ని కొనియాడిన ఆయన,గతంలో వెనుకబడ్డ ఈ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృషి, అంకితభావాన్ని అభినందించారు.భారత ప్రభుత్వం నినాదమైన 'ఆత్మనిర్భరత భారత్' కు మద్దతుగా రక్షణ, అంతరిక్ష రంగాల పరికరాల తయారీ పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించి, అందుకోసం శ్రీసిటీలో ప్రత్యేక జోన్ ఏర్పాటు కోసం పరిశీలించాలని శ్రీసిటీ ఎండీకి ఆయన సూచించారు.ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధిపై శ్రీసిటీ దృష్టిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ వివిధ రంగాలలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన, స్థానిక యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు పరిశ్రమలతో కలసి చేస్తున్న కృషిని కొనియాడారు.మిజోరాం ప్రభుత్వ అధికారుల బృందంతో కలిసి డైకిన్ పరిశ్రమలో నెలకొల్పిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ నిపుణులతో చర్చించారు. మిజోరాం యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో కొన్ని రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలతో జరిపిన చర్చలు మిజోరాం యువత సాధికారత పట్ల గవర్నర్ నిబద్ధతను చాటి చెప్పింది. పర్యటనలో భాగంగా శ్రీసిటీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)కళాశాలను సందర్శించి, విద్యా అవకాశాలు, ఆవిష్కరణలపై అక్కడ విద్యార్థులు అధ్యాపకులతో చర్చలు జరిపారు.గవర్నర్ బృందంలోని మిజోరాం యూత్ కమిషన్ చైర్మన్, కార్మిక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ప్రభుత్వ ఐటీఐ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, సైన్స్ కౌన్సిల్ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే శ్రీసిటీ విచ్చేసి, ఇక్కడ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల గురించి సంబంధిత అధికారులతో సమావేశమై పలు వివరాలను సేకరించారు.







# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి**

**- చిత్తూరు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు 2024 నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షన్మోహన్ పేర్కొన్నారు. బుధ వారం జీడీ నెల్లూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివతో కలసి సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్, ఎంసిసి, ఎలక్షన్స్ వ్యయం, ఎస్ఎస్ టిఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి, అకౌంట్స్, ఫిర్యాదులు, రిపోర్ట్స్, రవాణా, పోలింగ్, మేనేజ్మెంట్ టిమ్స్‌లోని అధికారులు ఎలక్షన్స్‌లో నిర్వహించవలసిన బాధ్యతలపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నిహాజకవర్గంలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి నియోజకవర్గం పరిధిలోని వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించా లన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎంసిసి) రావడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విభాగంలో మోడల్ కోడ్ అప్ కంటాక్ట్ (ఎంసిసి) చాలా ముఖ్యమైనద న్నారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తారని, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి రిపోర్టును ఆర్ ఓ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదును పేపర్‌పై పెట్టాలన్నారు, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలోనే పరిశీలించి వాటికి సంబంధించిన రిపోర్టును జిల్లా ఎన్నికల అధికారికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఏ రోజుకు సంబంధించిన రిపోర్ట్స్ ను అదే రోజు పంపించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రా లను పరిశీలించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నదా లేదాని ఏఈఆర్‌ఓలు నివేదికను జిల్లా ఎన్నికలు ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్‌కు సంబంధించి వీడియో గ్రాఫి చేయాలన్నారు. ఎలక్షన్ సమయంలో ఎవ్వరికి సెలవులు మంజూరు చేయరన్నారు. ఎలక్షన్స్ విధులలో నిర్లక్ష్యం చేసినచో చాలా ఇబ్బందులు పడవలసిస్తుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు నియోజకవర్గానికి రావడం జరుగుతుందని, వారు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తుంటారని, అందుకోసం అధికారులందరూ జాగ్రత్తగా బాధ్యతతో వారి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికలు పూర్తి అయినంతవరకు ఎంసిసి ఆములో ఉంటుందన్నారు. ఎలక్షన్స్ కు సంబంధించి హ్యాండ్ బుక్స్ పూర్తిగా చదవడం వల్ల సులువుగా ఎలక్షన్స్ విధులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంసిసికి సంబంధించి ఎంపీడీఓలు పరిశీలించాలన్నారు. ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ, ప్రైవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముం దుగా డిఎస్పీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న ఆ సమా చారాన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేయాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఖర్చు ను సంబంధిత పార్టీల అకౌంట్స్ జమచేయాలని, నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాలకు జమచేయాలన్నారు. అకౌం ట్స్ టీమ్స్ తప్పని సరిగా ఏ రోజు చేసిన ఖర్చులను ఆరోజే శాడో రిజిస్టర్ నమోదు చేయాలన్నారు.ఎస్ ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టిమ్స్ ప్రతి రోజు జరిగిన సంఘనట కు సంబందించి వివరాలతో పాటుగా వీడి యో గ్రాఫి చేసి పంచనాం నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి, జిల్లా ఎస్పీకి నివేదికను పంపించాలన్నారు. ఎలక్షన్స్ విధులలో ఏది తేలికగా తీసుకోకూడదని తెలిపారు. ఎలక్షన్ కోడ్ వచ్చిన వెంటనే ప్రతి కార్యాలయాల్లో ప్రభుత్వ అభివృద్ధికి సంబంధించి ఫొటోస్, బ్యానర్లు వెంటనే తొలిగించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రచార సమయంలో ఓటర్లకు డబ్బులు, ఆర్టికల్స్, మద్యం పంపిణీ చేసే సమయంలో ఎఫ్ఎస్‌టి టీమ్స్ తప్పని సరిగా వీడియో గ్రాఫి చేయాలన్నారు. అనంతరం గంగాధర నెల్లూరు మండల కేంద్రం లో ఉన్న జడ్పీ హై స్కూలు నందు గంగాధర నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంలు రిసెప్షన్ సెంటర్ ను జెసి.పి.శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎస్ఓలు, ఎంసిసి, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్ టి, వివిటి, అకౌంట్స్ టిమ్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరకట్టపై ఏకలవ్య భక్త కన్నప్ప విగ్రహాల ఏర్పాటు: ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలంలోని అక్కుర్తి ఎస్టీ కాలనీలో ఏకలవ్య, భక్తకన్నప్ప విగ్రహావిష్కరణ, ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ఏకలవ్య రాష్ట్ర అధ్యక్షులు దేవర కొండ శంకర్రావు, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ దాస సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రెసిడెంట్ దాసరామయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామ హేశ్వరి, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాళ్, మేకల కిరణ్ కుమార్, శ్రీనివాసరావు, మేడ పోతు రాజు, మేకల సురేష్, దాస చలపతి,దాస వెంకటయ్య, దాస శ్రీని వాసులు, కుంభ విజయకుమార్, నల్లగుండ్ల పొన్నయ్య, కుంభ మురగయ్య, ప్రభావతి, ఏ సురేష్, ఏ గోపాలకృష్ణ తదితరులు పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఏకలవ్య కులస్తులందరూ కలిసి విగ్రహావిష్కరణ చేసి శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏకలవ్య కులస్తుల ఆత్మీయ సదస్సు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పెద్దలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఏకలవ్య కులస్తులందరూ ఒక్కటిగా ఉంటూ వారి కులం అభివృద్ధి కోసం పాటుపడడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. అలాగే మీరు నాకు అర్జీ రూపంలో అడిగినవి కమ్యూనిటీ



హాల్ దీనికి త్వరలోనే స్థలం కేటా ఇస్తానని తెలిపారు. దేవస్థానంలో బోర్డు మెంబర్ త్వరలో మీకు మంచి నిర్ణయం చెబుతాను అన్నారు. స్వర్ణముఖి సుందరీకరణ కరకట్ట పైన ఏకలవ్య, భక్తకన్నప్ప విగ్రహాలను కూడా ఏర్పాటు చేస్తానని మీకు హామీ ఇస్తున్నాను అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏకలవ్య కులస్తులకు గత నాలుగు సంవత్సరాలుగా వారికి అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ముందుంటూ సహాయం చేస్తున్నానని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదాలు జగనన్నపై నాపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ భాను యాదవ్, హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీ రాములమ్మ, సర్పంచ్ కృష్ణయ్య, తోటి ప్రభాకర్, సీనయ్య, రామయ్య, మునిరత్నం, ముద్దుమూడి రవి, రామారావు, మనోహర్, గురవయ్య, సురేంద్ర యాదవ్, వెంకటరామయ్య, కే సురేంద్ర, కొండయ్య, కామయ్య తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# వినూత్న ఆలోచనలకు పదును

## సేలాస్ట్రా తో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపు...వి సి భారతి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్**...శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో మార్చి 5, 6 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ సేలాస్ట్రా లో 865 మందికి పైగా పాల్గొన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలు తమ సాంకేతిక నైపుణ్యం మరియు వినూత్న ఆలోచనలను ప్రదర్శించేందుకు కలిసి వచ్చాయి. ఈ కార్యక్రమంలో సాంకేతిక పేపర్ ప్రదర్శనలు, వర్క్‌షాప్, పోస్టర్ ప్రదర్శన, క్రాస్ వర్డ్స్, సాంకేతిక నిచ్చెన, టెక్నికల్ చార్డ్స్, టెక్నికల్ వర్డ్ బిల్డ్, కోడింగ్ పోటీలు, పోటీలు మరియు సవాళ్లు ఉన్నాయి. కె బి సి పి మరెన్నో నిర్వహించారు. పాల్గొనేవారు అసాధారణమైన నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను ప్రదర్శించారు, పోటీని తీవ్రంగా మరియు ఉత్తేజపరిచారు. బుధవారం వర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. భారతి మన మధ్య ఉండటం మాకు గౌరవం గా ఉందన్నారు. సీనియర్ సైంటిస్ట్ టెక్నాలజిస్ట్‌నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ, డి ఓ ఎస్ విభాగంఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. టెక్‌ఫెస్ట్ ఈవెంట్‌లు శక్తి వనరులను ప్రసరింపజేసే తన జ్ఞాన పదాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరంగా వారి జ్ఞానం, మేధో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం మరియు నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని గౌరవ అతిథి చెప్పారు. వై. భార్గవ, ప్రభుత్వ పాలిటెక్నిక్ నుండి సివిల్ ఇంజినీర్ విభాగంలో రిటైర్డ్ అధిపతి ఇన్‌స్టా కుప్పా రాయబారి గౌరవనీయ అతిథిగా సత్కరించారు. వివిధ కళాశాలల నుండి పాల్గొన్న విద్యార్థులతో పాటు ఆర్గనైజింగ్ కమిటీ మరియు విద్యార్థుల కృషిని ఆయన అభినందించారు మరియు అభినందించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున, సి ఎస్ ఈ విభాగం అధినేత ప్రొఫెసర్ సరిత, ఫ్యాకల్టీ కన్వీనర్ కె లావణ్య, ఫ్యాకల్టీ కో-



కన్వీనర్ జి. రాధిక, స్టూడెంట్ కన్వీనర్ లికిత్స్, స్టూడెంట్ కో-కన్వీనర్ షేక్ యాస్మిన్ అభినందించారు. విజేతలు అందరూ మరియు వివిధ కళాశాలలు మరియు అధ్యాపకుల నుండి పాల్గొన్న వారందరికీ ఈవెంట్ అంతటా వారి అద్భుతమైన మద్దతు కోసం మరియు సేలాస్ట్రా ను భారీ విజయవంతం చేయడంలో సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గ్రామంలో ఉన్న గొప్ప వారిని ఆదర్శవంతంగా తీసుకోవాలని స్థానిక సర్పంచి దివ్య అన్నారు. కార్వేటి నగరం మండలం ఆర్కే వివిపేట పంచాయతీ ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి అధ్యక్షుడు జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవకి లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. అనంతరం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ ఆత్మ చైర్మన్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి నగదు బహుమతిని అందజేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు, మాజీ సర్పంచి చంద్రమౌళి, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన మండల ఎన్నికల ఇన్చార్జిగా రాఘవ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలానికి ఎన్నికల ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు ఆధ్వర్యంలో మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి అన్నామలై పార్టీ కార్యాలయంలో దుస్సాలవతో సన్మానించి అభినందించారు. మిగతా మండలాల్లో ఎన్నికల ఇన్చార్జిలుగా నియమితులైన వారు పెనుమూరు మండలం- భాను ప్రసాద్ ఎస్ ఎస్ ఆర్ పురం మండలం - హరీశ్వర్, గంగాధర నెల్లూరు మండలం - జైపాల్ రాజు వెదురుకుప్పం మండలం యతీశ్వర్ రెడ్డి, పాల సముద్రం మండలం - బుర్రా వెంకటేష్ కార్వేటినగరం టౌన్ - విజయ్ ,కార్వేటి నగరం మండలం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ వారు ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆదేశాల ప్రకారం ఈ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్‌ని అఖండ మెజారిటీతో గెలిపించుకొనే దిశగా ముందుకు వెళ్లాలని మా మనవి.

# విద్య దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**మీ పిల్లల చదువులకు భవిష్యత్తుకు నేను గ్యారెంటీ అంటూ కేవలం బటన్ నొక్కుతూ ఫీజులు జమ చేస్తున్నామని, సీఎం జగన్ ఇప్పటివరకు విద్యార్థుల తల్లి అకౌంట్లో జమ కాలేదని, ఎన్నికల నోటిఫికేషన్ లోపు ఫీజులు బకాయిలు విడుదల చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భవాని నగర్ కూడలి లో విద్యార్థులు నిరసన చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతు మొన్ననే బటన్ నొక్కం అని గొప్పలు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం అన్ని కళాశాల విద్యార్థుల తల్లి అకౌంట్ లలో మాత్రం ఖాళీ అకౌంట్ లు దర్శనం ఇస్తున్నాయిన్నారు. ఇలాంటి మోసపు ప్రచార ఆర్భటాలు మానుకొని విద్యార్థులుకు రావాలిసిన న్యాయమైన ఫీజు బకాయిలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఫీజులు బకాయిలు వల్ల విద్యార్థులు కళాశాల యాజమాన్యం కు ఫీజులు చెల్లించలేక, వారికీ పాఠాలు చెప్పే వారికీ జీతాలు ఇవ్వక గందరగోళం ఏర్పడి తలలు పట్టుకొని కళాశాల యాజమాన్యలు కూర్చున్నాయిఅని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా మీ జగన్ మామయ్య ఉన్నారని, గొప్పలు చెప్పుకుంటూ ఫీజులు కోట్ల రూపాయలు బకాయిలు ఇవ్వకుండా జగన్ మామయ్య మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఫీజు బకాయిలు ఇవ్వకుంటే విద్యార్థులు ఇంటికి పంపడానికి సిద్ధం అని అన్నారు. తక్షణమే ఫిజు బకాయిలు విడుదల చేయాలనీ లేని పక్షం లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉదృత పోరాటాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, తేజ, నగర నాయకులు శివ, బాల, హోర్శద్, సుభాన్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు స్కౌట్స్ అండ్ గైడ్స్ భారీ ర్యాలీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శ్రీకాళహస్తీశ్వరుని కళ్యాణోత్సవం సందర్భంగా బాల్య వివాహాలను నిర్వహించరాదని శ్రీకాళహస్తి డి.ఎస్.పి. ఉమ మహేశ్వర్ కోరారు. పట్టణంలోని రాజగోపురం నుండి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భారీ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డియస్పీ ఉమమహేశ్వర్ మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని, అట్లు ప్రోత్సాహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చదువుకునే వయస్సులో పుస్తెల భారం మోపవద్దని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా కమీషనర్లు ఎం.ఎం. రెడ్డి, టి. రమేష్ బాబు, యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, సహాయ కమీషనర్ సి. పార్వతి, గైడ్ కెప్టెన్ పద్మావతి, నిర్మల, సరిత, స్కౌట్ మాస్టర్లు సుబ్రహ్మణ్యం, ధనుష్, లీడర్లు మహేంద్ర, విద్యాసాగర్, చందు, అభిరామ్, యోగేష్ పాల్గొనగా జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, బాబుగ్రహారం, సరస్వతి బాయ్, భాస్కర పేట పురపాలక ఉన్నత పాఠశాలల, ఎపి గిరిజన సంక్షేమ పాఠశాల, అర్సీపీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి 350 స్కౌట్స్ అండ్ గైడ్స్, రోవర్లు, రేంజర్లు పాల్గొన్నారు.

# బలిజల సమన్యాయంకై బలిజ సేన ఆవిర్భావం

## వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రాజకీయంగా అన్ని రంగాలలో జనాభా ప్రాతిపాదికన సమన్యాయం చేయాలంటూ దీనికోసం "బలిజసేన" ను ఆర్భించిందని బలిజసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పడిన విలేకరుల సమావేశంలో బలిజ సేన రాష్ట్ర కార్యవర్గాన్ని పరిచయం చేస్తు లోగోను ఆవిష్కరించి భవిష్యత్ కార్యచరణను మీడియాకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కాపు, ఒంటరి, తెలగ, బలిజ, తూర్పు కాపు, మన్నూరు కాపు వారిని కేవలం ఓటర్లు గాని పరిగణిస్తూ రాజకీయంగా అనగదొక్కే ప్రయత్నాలు దశాబ్దాలుగా జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో బలిజలకు 80 శాతం సీట్లు వచ్చేలా భవిష్యత్తు కార్యచరణ చేస్తున్నామన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి క్రియాశీలకంగా వ్యవహరించేలా బలిజ సేన కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలిజ సంఘాలు బలిజ సేనకు మద్దతుగా నిలవాలన్నారు. విద్య ఉపాధి అవకాశాల్లో బలిజలకు అన్యాయం జరుగుతొందన్నారు. బలిజలను బీసీ జాబితాలో చేర్చేందుకు కృషి



చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన రాష్ట్ర బలిజ సేన కమిటీని మీడియాకు పరిచయం చేశారు. ఈ సమావేశంలో బలిజ సేన రాష్ట్ర కార్యదర్శి గోపి రాయల్, ఎర్రం శెట్టి మస్తాన్ రాయల్, డాక్టర్ కరుణానిధి, రవి, బెల్లంకొండ సురేష్, వేణు, మల్లేశ్వరరావు, సావిత్రి, నిర్మలాదేవి, రాజమ్మ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బలిజ సేన ఇన్చార్జులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో ప్రముఖ దర్శకుడు సందీప్ వంగా



తిరుమల, మేజం న్యూస్:తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ దర్శకుడు సందీప్ వంగా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా జన్మస్థల శివపార్వతుల ఉత్సవ మూర్తుల ఊరేగింపు



**రామచంద్రపురం,మేజర్ న్యూస్**

...రామచంద్రాపురం మండలం అనుపల్లి పంచాయతీ రేఖల చేను పరిధిలో శ్రీ జన్మస్థల శివాలయం నుండి మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శివపార్వతుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు శివ నామస్మరణల మధ్య ఘనంగా ప్రారంభమైంది. మొదటి రోజు ఉత్సవ మూర్తుల వాహనం ముందు భక్తజన బృందాలు కోలాటం,చెక్కభజన, వివిధ రకాల వాయిద్యాల నడుమ స్వామివారిని కీర్తిస్తూ నడుస్తుండగా ఉప్పులివంక రెడ్డి వారి ఇండ్లు. గోకులాపురం భువనేశ్వర్ పురం గడ్డ కింద పల్లి. గడ్డ కింద పల్లి హరిజనవాడ. అనుపల్లి అనుపల్లి హరిజనవాడ గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవమూర్తులకు కర్పూర నీరాజనాలు అందిస్తూ తరించారు.